## 6వ మాట

కృపా సత్య సంపూర్ణుడైన యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక !

**మూలవాక్యము: యోహాను 19:30** యేసు ఆ చిరక పుచ్చుకొని **సమాప్తమైనదని** చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను.

**సమాప్తము అనగా....... finished, ముగించటం, సంపూర్తి చేయటం అని అర్థం. తండ్రి యేసుక్రీస్తును ఈ భూమి మీదికి ఏ ఉద్దేశ్యముతో పంపించారో, ఆ ఉద్దేశ్యము, ఆ కార్యము యేసయ్య సిలువ యాగము ద్వారా సంపూర్తి చేయడము జరిగింది.**

**ప్రవచనము: యెషయా53:10** అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను ఆయన అతనికి వ్యాధి కలుగజేసెను. అతడు తన్ను తానే అపరాధపరిహారార్థబలిచేయగా అతని సంతానము చూచును. అతడు దీర్ఘాయుష్మంతుడగును, **యెహోవా ఉద్దేశము అతని వలన సఫలమగును.**

**యోహాను 19:28 -** అటుతరువాత సమస్తమును అప్పటికి సమాప్తమైనదని యేసు ఎరిగి లేఖనము నెరవేరునట్లునేను దప్పిగొను చున్నాననెను.

**యేసయ్య సిలువలో పలికిన 6వ మాటను మనము ద్యానము చేస్తున్నాము.**

**యేసయ్య అప్పటికి(సిలువలో ఉన్నప్పటికి) ఏమి సమాప్తము చేశారో వాక్యములో ధ్యానము చేద్దాం:-**

1. **మాట సమాప్తము చేసియున్నారు: రోమా 9:27 -** మరియు ప్రభువు **తన మాట సమాప్తము చేసి,** క్లుప్తపరచి భూలోకమునందు దానిని నెరవేర్చును గనుక ఇశ్రాయేలు కుమారుల సంఖ్య సముద్రపు ఇసుకవలె ఉండినను శేషమే రక్షింపబడునని

   **యెహెజ్కేలు 37:14 -** నేను యెహోవానై యున్నానని మీరు తెలిసికొందురు; మీరు బ్రదుకునట్లు నా ఆత్మను మీలో ఉంచి మీ దేశములో మిమ్మును నివసింపజేసెదను; **యెహోవానగు నేను మాట ఇచ్చి దానిని నెరవేర్తునని మీరు తెలిసికొందురు.** ఇదే యెహోవా వాక్కు.

   **సంఖ్యా 23:19 -** దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాడు పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాడు ఆయన చెప్పి చేయకుండునా? **ఆయన మాట యిచ్చి స్థాపింపకుండునా?**

2. **తనను గుర్చిన సంగతి సమాప్తము చేసియున్నారు: లూకా 22:37 -** ఆయన అక్రమకారులలో ఒకడుగా ఎంచబడెను అని వ్రాయబడిన మాట నాయందు నెరవేరవలసియున్నది ఏలయనగా **నన్నుగూర్చిన సంగతి సమాప్తమవుచున్నదని** మీతో చెప్పుచున్నాననెను . **ఆ సంగతి ఏమిటంటే?**

**యోహాను 18:14 -** ఒక **మనుష్యుడు ప్రజలకొరకు చనిపోవుట ప్రయోజనకరమని** యూదులకు ఆలోచన చెప్పినవాడు

**యోహాను 11:49-52 -** అయితే వారిలో కయప అను ఒకడు ఆ సంవత్సరము ప్రధాన యాజకుడైయుండి మీకేమియు తెలియదు. **మన జనమంతయు నశింప కుండునట్లు ఒక మనుష్యుడు ప్రజలకొరకు చనిపోవుట మీకు ఉపయుక్తమని**

**మీరు ఆలోచించుకొనరు అని వారితో చెప్పెను.** తనంతట తానే యీలాగు చెప్పలేదు గాని ఆ సంవత్సరము ప్రధానయాజకుడై యుండెను గనుక. యేసు ఆ జనముకొరకును, ఆ జనము కొరకు మాత్రమేగాక చెదరిపోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును, చావనైయున్నాడని ప్రవచించెను.

**యోహాను 13:3 -** **తండ్రి తనచేతికి సమస్తము అప్పగించెననియు**, తాను దేవునియొద్ద నుండి బయలుదేరి వచ్చెననియు, దేవునియొద్దకు వెళ్లవలసి యున్నదనియు యేసు ఎరిగి

**లూకా 18:32,33** ఆయన అన్యజనుల కప్పగింపబడును. వారు ఆయనను అపహసించి, అవమానపరచి, ఆయనమీద ఉమ్మి వేసి, ఆయనను కొరడాలతో కొట్టి చంపుదురు. మూడవ దినమున ఆయన మరల లేచునని చెప్పెను.

3. **ధర్మశాస్త్రమును సమాప్తము చేసియున్నారు: రోమా 10:4 -** విశ్వసించు ప్రతివానికి నీతి కలుగుటకై **క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు.**

**మత్తయి 5:17** ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు నెరవేర్చుటకే గాని కొట్టి వేయుటకు నేను రాలేదు.

**హెబ్రీ 9:16** మరణశాసనమెక్కడ ఉండునో అక్కడ మరణశాసనము వ్రాసినవాని మరణము అవశ్యము.

**యేసయ్య ధర్మశాస్త్రమును నెరవేర్చి, దానిని కొట్టివేయుట(ఎఫెసీ2:14) ద్వారా ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు.**

4. **మన దోషశిక్ష సమాప్తము చేసియున్నారు: విలాపవాక్యములు 4:22** - సీయోను కుమారీ, నీ **దోషశిక్ష సమాప్తమాయెను** ఇకమీదట ఆయన మరెన్నడును నిన్ను చెరలోనికి కొనిపోడు ఎదోము కుమారీ నీ దోషమునకు ఆయన శిక్ష విధించును నీ పాపములను ఆయన వెల్లడిపరచును.

**విలాప వాక్యములు 5:7** మా **తండ్రులు పాపము** చేసి గతించిపోయిరి మేము **వారి దోషశిక్షను** అనుభవించు చున్నాము.

**యెషయా 53:5** మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను **మన సమాధానార్థమైన శిక్ష** అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.

5. **మన దుఃఖదినములు సమాప్తము చేసియున్నారు: యెషయా 60:20** నీ సూర్యుడికను అస్తమింపడు నీ చంద్రుడు క్షీణింపడు యెహోవాయే నీకు నిత్యమైన వెలుగుగా ఉండును **నీ దుఃఖదినములు సమాప్తములగును.**

**మత్తయి 26:38** అప్పుడు యేసుమరణమగు నంతగా **నా ప్రాణము బహు దుఃఖములో మునిగియున్నది;** మీరు ఇక్కడ నిలిచి, నాతోకూడ మెలకువగా నుండు డని వారితో చెప్పి

**మన దుఃఖదినములు సమాప్తము చేయుట కొరకే యేసయ్య ప్రాణము బహు దుఃఖములో మునిగి పోయిందని మనము గ్రహించాలి.**




6. **సమాధాన కార్యము సమాప్తము చేసియున్నారు: కొలస్సీ 1:19,20** ఆయనయందు సర్వ సంపూర్ణత నివసింపవలెననియు, ఆయన **సిలువరక్తముచేత సంధిచేసి,** ఆయనద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని **ఆయనద్వారా తనతో సమాధాన పరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను.**
7. **భూమి మీద తనకిచ్చిన పనిని సమాప్తము చేసియున్నారు: యోహాను 17:4** **చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి** భూమిమీద నిన్ను మహిమ పరచితిని.

**ఇక ముందుకు యేసుక్రీస్తు సమాప్తము చేయబోవు సంగతులు:**

1. **దేవుని మర్మము: ప్రకటన 10:7** యేడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్తప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను.
2. **యెరూషలేము యొక్క యుద్ధకాలము: యెషయా 40:2** నా జనులను ఓదార్చుడి ఓదార్చుడి యెరూషలేముతో ప్రేమగా మాటలాడుడి ఆమె యుద్ధకాలము సమాప్తమయ్యెను ఆమె దోషరుణము తీర్చబడెను యెహోవా చేతివలన ఆమె తన సమస్త పాపముల నిమిత్తము రెండింతలు పొందెనను సమాచారము ఆమెకు ప్రకటించుడి.
3. **దేవుని ఉగ్రత: దానియేలు 8:19** మరియు అతడు ఉగ్రత సమాప్తమైన కాలమందు కలుగబోవునట్టి సంగతులు నీకు తెలియజేయు చున్నానువిలయనగా అది నిర్ణయించిన అంత్యకాల మును గూర్చినది ..
   **ప్రకటన 6:17** బండల సందులలోను దాగుకొనిసింహాసనాసీనుడై యున్న వానియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు ఉగ్రత మహాదినము వచ్చెను; దానికి తాళజాలినవాడెవడు? మీరు మామీద పడి ఆయన సన్నిధికిని గొఱ్ఱెపిల్ల ఉగ్రతకును మమ్మును మరుగు చేయుడి అని పర్వతములతోను బండలతోను చెప్పుచున్నారు
4. **ఆశ్చర్యము: దానియేలు 12:1,2,6** ఆ కాలమందు నీ జనుల పక్షమున నిలుచునట్టి మహా అధిపతియగు మిఖాయేలు వచ్చునుఅప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని యీ కాలము వరకు . ఎన్నటికిని కలుగనంత ఆపద కలుగును; అయితే నీ జనులలో గ్రంథమునందు దాఖలైనవారెవరో వారు తప్పించుకొందురు. మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు; కొందరు నిత్యజీవము అనుభ వించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు.
   ఆ యిద్దరిలో ఒకడు నార బట్టలు వేసికొన్నవాడై యేటినీళ్లపైన ఆడుచుండువాని చూచిఈ యాశ్చర్యము ఎప్పుడు సమాప్తమగునని యడుగగా
5. **సకల సంగతులు: దానియేలు 12:7** – నారబట్టలు వేసికొని యేటిపైన ఆడుచున్న ఆ మనుష్యుని మాటను నేను వింటిని; ఏమనగా, అతడు తన కుడిచేతిని ఎడమచేతిని ఆకాశముపైపుకెత్తి నిత్యజీవి యగు వాని నామమున ఒట్టుపెట్టుకొని, ఒకకాలము కాలములు అర్ధకాలము పరిశుద్ధజనముయొక్క బలమును కొట్టివేయుట ముగింపబడగా సకల సంగతులు సమాప్తములగుననెను.




**ప్రకటన 16:17, 18 -** ఏడవ దూత తన పాత్రను వాయుమండలముమీద కుమ్మరింపగా సమాప్తమైనదని చెప్పుచున్నయొక గొప్ప స్వరము గర్భాలయములో ఉన్న సింహాసనము నుండి వచ్చెను.
అప్పుడు మెరుపులును ధ్వనులును ఉరుములును పుట్టెను పెద్ద భూకంపమును కలిగెను మనుష్యులు . భూమిమీద పుట్టినది మొదలుకొని అట్టి మహాభూకంపము కలుగలేదు.
**ప్రకటన 21:6** మరియు ఆయన నాతో ఇట్లనెను సమాప్తమైనవి; నేనే అల్ఫాయు ఓమెగయు, అనగా ఆదియు అంతమునై యున్నవాడను; దప్పిగొను వానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును

**పరిశుద్ధ గ్రంథములో ఎవరెవరు ఏమేమి సమాప్తము(సంపూర్తి) చేశారో వాక్యములోచూద్దాం!**

1. **నోవహు – ఓడ నిర్మాణము: ఆదికాండము6:22** నోవహు అట్లు చేసెను; దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను.
2. **మోషే – ప్రత్యక్ష గుడారము నిర్మాణము: నిర్గమ 39:32** ప్రత్యక్షపు గుడారపు మందిరము యొక్క పని యావత్తును సంపూర్తి చేయబడెను. యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన ప్రకారముగానే ఇశ్రాయేలీయులు చేసిరి.
3. **సొలోమోను – దేవుని మందిరము: 1రాజులు 9:25**మరియు సొలొమోను తాను కట్టించిన బలిపీఠముమీద ఏడాదిలో మూడు మారులు దహనబలులను సమాధాన బలులను యెహోవాకు అర్పించుచు యెహోవా సముఖ మందున్న పీఠముమీద ధూపద్రవ్యము వేయుచుండెను; పిమ్మట అతడు మందిరమును సమాప్తము చేసెను
4. **జెరుబ్బాబేలు – పాడైపోయిన మందిర నిర్మాణము: ఎజ్రా 3:8** యెరూషలేములోనుండు దేవునియొక్క మందిరమునకు వారు వచ్చిన రెండవ సంవత్సరము రెండవ నెలలో షయల్తీ యేలు కుమారుడైన జెరుబ్బాబెలును యోజాదాకు కుమారు డైన యేషూవయును, చెరలోనుండి విడిపింపబడి యెరూష లేమునకు వచ్చినవారందరును పని ఆరంభించి, యిరువది సంవత్సరములు మొదలుకొని పై యీడుగల లేవీయులను యెహోవా మందిరముయొక్క పనికి నిర్ణయించిరి.

**ఎజ్రా6:15** రాజైన దర్యావేషు ఏలుబడియందు ఆరవ సంవత్సరము అదారు నెల మూడవనాటికి మందిరము సమాప్తి చేయబడెను.

**మనమేమి సమాప్తము(సంపూర్తి) చేయాలి? యేసయ్య మనకిచ్చిన భాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చాలి.**

1. **సకల జనులకు సువార్త ప్రకటించుట: మార్కు 16:15** మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.
2. **సకల జనులను యేసయ్య శిష్యులుగా చేయుట: మత్తయి 28:19** కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు




3. **పరిశుద్ధతను సంపూర్తి చేయాలి: 2కొరింథీ 7:1** ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసి కొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము.
4. **పరిశుద్ధుల కొరకు దాతృత్వము కలిగి ఇచ్చుట: 2కొరింథీ 8;6, 11** కావున తీతు ఈ కృపను ఏలాగు పూర్వము మొదలుపెట్టెనో ఆలాగున దానిని మీలో సంపూర్ణము చేయుమని మేమతని వేడు కొంటిమి.కావున తలపెట్టుటకు సిద్ధమైన మనస్సు మీలో ఏలాగు కలిగెనో, ఆలాగే మీ కలిమికొలది సంపూర్తియగునట్లు మీరు ఆ కార్యమును ఇప్పుడు నెర వేర్చుడి.

**యేసయ్య తండ్రి తన ఇచ్చిన పని యంతటిని సంపూర్తి చేశారు పరిశుద్ధ గ్రంధంలో ఆయా వ్యక్తులు వారికివ్వబడిన బాధ్యతలు సంపూర్తి చేశారు. నీవు, నేను ఈ లోకంలోనికి ఏ ఉద్దేశ్యము చేత పంపబడ్డామో, ఏ బాధ్యతలు మనకు అప్పగించబడ్డాయో వాటన్నిటిని మనము కూడా నెరవేర్చి సంపూర్తి చేయవలసిన వారమై యున్నాము అలా చేయకపోతే?**

హెచ్చరిక:- **యెషయా 38:12** నా నివాసము పెరికివేయబడెను గొర్రెలకాపరి గుడిసెవలె అది నాయొద్దనుండి ఎత్తి కొని పోబడెను. నేయువాడు తన పని చుట్టుకొనునట్లు నేను నా జీవము ముగించుచున్నాను ఆయన నన్ను బద్దెనుండి కత్తిరించుచున్నాడు ఒక దినములోగా నీవు నన్ను సమాప్తిచేయుచున్నావు.

**ఈ మాటలో యేసయ్య తండ్రి ఇచ్చిన బాధ్యతను సంపూర్తి చేసినట్లు గమనించగలము. ఆలాగున మనకు దేవుడు ఈ లోకములో ఏ బాధ్యత ఇచ్చారో దానిని సంపూర్తి చేసుకొని పరలోక రాజ్యములో చేరగల కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికీ దయచేయును గాక.....ఆమేన్.....ఆమేన్......ఆమేన్......**